


జిల్లెలగూడ పరిధిలోని పలు కాలనీల్లో రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి. – బడంగ్‌పేట, నవంబర్28



సభకు హాజరైన జనం. – బడంగ్‌పేట, నవంబర్28

# విజన్‌తో మహేశ్వరం ప్రగతి

- రూ.40కోట్లతో చెరువుల సుందరీకరణ
- మున్సిపల్, కార్పొరేషన్లలో రూ.వెయ్యికోట్లతో అభివృద్ధి పనులు
- 6వేల మందికి ఇండ్ల స్థలాల పంపిణీ
- బీఆర్ఎస్ గెలిస్తేనే మహేశ్వరం నియోజకవర్గం మరింత అభివృద్ధి
- విలేకరుల సమావేశంలో మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, నవంబర్ 28(నమస్తే తెలంగాణ) : మహేశ్వరం నియోజకవర్గాన్ని ఓ విజన్‌తో అభివృద్ధి చేశాం. గతంలో ఎన్నడూ జరుగనంత అభివృద్ధి ఈ తొమ్మిదిన్నరేండ్లలో జరిగింది. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలోనే రూ.వెయ్యి కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాం. గురుకులాలు, కాలేజీలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చాం. పరిశ్రమలతో ఉద్యోగ, ఉపాధి కల్పించాం. రూ.40కోట్లతో చెరువులను సుందరీకరించడంతోపాటు, అనేక కాలనీలను ముంపు ముప్పు నుంచి బయటపడేశామని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె తుక్కుగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మెడికల్ కాలేజీని పట్టుబట్టి సాధించామని, మెట్రో రైలు విస్తరణను కూడా చిత్తశుద్ధితో పూర్తి చేస్తామన్నారు. మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు డిసైడ్ అయ్యారని, మహేశ్వరంలో అభివృద్ధి,



సంక్షేమ కార్యక్రమాలు కొనసాగేందుకు తనను ఆశీర్వదించాలని కోరారు.

### ఇవ్వని హామీలను ఎన్నో నెరవేర్చాం

ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు ఎవరూ అడుగకున్నా అనేక అభివృద్ధి కార్యక్రమాలను మహేశ్వరం నియోజకవర్గంలో చేపట్టామని సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలోనే రూ.వెయ్యి కోట్లకు పైగా నిధులను వెచ్చిం చి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రోడ్ల విస్తరణను చేపట్టి రాకపోకలను సులభతరం చేయడంతోపాటు వివిధ ప్రాంతాలకు కనెక్టివిటీని పెంచామన్నారు.

### అందుబాటులోకి ఉన్నత విద్య..

పేద విద్యార్థుల కోసం ఎనిమిది గురుకులాలను ఏర్పాటు చేయడంతోపాటు మరో ఎనిమిది గురుకులాల్లో ఇంటర్ విద్యను అందుబాటులోకి తెచ్చినట్లు సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. బీసీలకు డిగ్రీ కాలేజీ, లా కాలేజీ, డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేశామన్నారు. మెడికల్ కాలేజీ వచ్చే ఏడాది అందుబాటులోకి వస్తుందన్నారు. ఎవరూ అడగకున్నా.. ఇవన్నీ చేశామన్నారు. మన ఊరు– మన బడి కార్యక్రమంలోఅనేక ప్ర భుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామన్నారు. భవిష్యత్తులో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటుపై దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. తుక్కుగూడ ప్రాంతానికి పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

### ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి

శంషాబాద్ నుంచి తుక్కుగూడ, కందుకూరు వర కు మెట్రోను విస్తరించేందుకు రూ.6వేల కోట్లను బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం చిత్తశుద్ధితో పూర్తి చేస్తుందని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. తుక్కుగూడ ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలు రానున్నాయని, పులిమామిడి, నాగిరెడ్డి పల్లిలలో కంపెనీలను ఏర్పాటు చేయడంతో పాటు మామిడిపల్లిలో ఐటీ టవర్‌ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తిమ్మాపూర్ రోడ్డును నాలుగు లైన్లకు విస్తరించడంతో రెండు నేషనల్ హైవేలకు కనెక్టివిటీ ఏర్పడుతుందని, నియోజకవర్గంలో ఇంకా అనేక రోడ్లను విస్తరించాల్సి ఉందన్నారు. ఎయిర్ పోర్టుకు వెళ్లే రూట్‌లో వయా మల్లాపూర్ మీదు గా నాదర్‌గూల్, గుర్రంగూడ వరకు రోడ్డును విస్తరించే ప్రతిపాదన ఉందన్నారు. తనతోపాటు సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానన్నారు.




నమస్కారం!

మన మహేశ్వరం నియోజకవర్గ ప్రగతి ప్రస్థానంలో మీ సహకారం మరువలేనిది. గత ఎన్నికల్లో నాపై సంపూర్ణ విశ్వాసం తో నియోజకవర్గ బాధ్యతలను నాకు అప్పగించారు. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిత్యం కాపాడుకుంటూ.. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. రాష్ట ముఖ్యమంత్రివర్యులు శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఆ ప్రగతి ఫలాలు ఇప్పుడు మీ కళ్లెదుటే ఉన్నాయి... మహేశ్వరం నియోజకవర్గ ప్రతినిధిగా ఇక్కడి ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేశాను.

ఈ అభివృద్ధి ఇలాగే నిరాటంకంగా కొనసాగాలంటే మీ ఆశీర్వాదం నాకు మరోసారి కావాలి. రానున్న ఐదేళ్లు మనందరం కలిసి మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళదాం.

మీ...

పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి

BRS పార్టీ అభ్యర్థి, మహేశ్వరం నియోజకవర్గం



కారు గుర్తుకే మన ఓటు

అభివృద్ధి కొనసాగాలంటే...

మళ్ళీ సబితమ్మే రావాలి...

పోలింగ్ తేదీ 30-11-2023

సమయం ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు

| క్ర. సం. | అభ్యర్థి పేరు | పార్టీ పేరు | అభ్యర్థి ఫోటో | గుర్తు | |
|---|---|---|---|---|---|
| 3 | పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి PATLOLLA SABITHA INDRA REDDY پٹلولا سبیتا اندرا ریڈی | भारत राष्ट्र समिति |  |  | ← |